క్లుప్తంగా

నేటి నుంచి చిల్డ్రన్స్ ఫెస్టివల్

ఉక్కునగరం: వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం చిల్డ్రన్స్ ఫెస్టివల్ ప్రారంభం కానుంది. రెండు రోజుల పాటు స్థానిక అంబేడ్కర్ కళాక్షేత్రంలో ఉదయం 10 గంటలకు ఫెస్టివల్ ప్రారంభమవుతుందని కన్వీనర్ కె.సుశీల తెలిపారు. బాలబాలికలు ఫెస్టివల్‌కు హాజరు కావాలని కోరారు.

కాపు వనభోజన పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్లు రామారావు, అనూష తదితరులు

గాజువాక: శ్రీకృష్ణ దేవరాయ గాజువాక కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న కాపు వనభోజన పోస్టర్‌ను కార్పొరేటర్లు రాజాన రామారావు, గుడివాడ సాయి అనూష గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 24న ఈ కార్యక్రమాన్ని అప్పికొండ బీచ్‌లో ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు జెర్రిపోతుల ముత్యాలు, నాయకులు గుడివాడ లతీష్, తలారి వెంకట రమణ, కరణం బాబూరావు, గంతకోరు అప్పారావు, గొల్లవిల్లి నూకరాజు, రాము, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

'మానవత' సేవలు అభినందనీయం



ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

గాజువాక : మానవత సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. శ్రామికనగర్‌లో గురువారం నిర్వహించిన ఆ సంస్థ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో పలువురు ప్రముఖులను సత్కరించారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, పేదలకు నిత్యావసర సరకులు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానవత సంస్థ అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. గాజువాకలో సంస్థ కార్యాలయానికి మంచినీటి బోరు వేయించేందుకు కృషి చేస్తానన్నారు. సౌత్ ఏసీపీ టి.త్రినాథ్, సంస్థ వ్యవస్థాపకుడు ఎస్.రామచంద్రారెడ్డి, గాజువాక శాఖ చైర్మన్ దేనంకొండ కృష్ణంరాజు, ఏయూ మాజీ రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, ప్రతినిధులు సాగిరాజు జానకి రామరాజు, కె.పుణ్యవతి, బలిరెడ్డి సత్యనారాయణ, మాటూరి శ్రీనివాసరావు, ఆర్.జగదీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

గాజువాక : స్థానిక ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో గురువారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను ఏయూ లైబ్రరీ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ధనరాజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మనిషి జీవితంలో గ్రంథాలయాలు ప్రముఖ పాత్రను పోషిస్తాయన్నారు. కళాశాల కరస్పాండెంట్ వి.రామారావు, ప్రిన్సిపాల్ ఎ.బాలకృష్ణ, సహాయ ప్రిన్సిపాల్ రామసన్యాసిరావు, లైబ్రేరియన్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

పెదగంట్యాడ: అదానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. అదానీ ఫౌండేషన్, అదానీ గంగవరం పోర్టు ఆధ్వర్యంలో ఈ నెల 11న దళ్లివానిపాలెం సామాజిక భవనంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 148 మందికి కంటి పరీక్షలు చేశారు. వారిలో కళ్లద్దాలు అవసరమైన 69 మందిని గుర్తించి, కార్పొరేటర్ వంశీరెడ్డి చేతుల మీదుగా గురువారం వాటిని పంపిణీ చేశారు. పోర్టు ప్రతినిధులు అచ్యుతరావు, నారాయణ, సీఎస్సార్ మేనేజర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

రైతుబజారుకు కొత్త సొబగులు





- చూడముచ్చటగా పెదగంట్యాడ రైతుబజారు
- రూ.7లక్షలతో వసతుల కల్పన
- రైతులు, వినియోగదారుల హర్షం

పెదగంట్యాడ: రైతుబజారు రంగులద్దుకుంది.. కొత్త సొబగులతో కళకళలాడుతోంది. రైతులు ఉండే స్టాళ్లను కొత్తగా రూపుదిద్ది, రూఫ్ మొత్తం రేకులతో నిర్మించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. స్టాళ్లలో విద్యుత్ దీపాలు అమర్చడంతో వెలుగులతో నిండిపోయింది.

నాడు అలా..

పెదగంట్యాడ రైతుబజారును 2002లో నిర్మించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల రైతులు తాము పండించిన తాజా కూరగాయలను, ఆకు కూరలను ఇక్కడికి తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. అంతవరకు బాగానే ఉన్నా.. బజారు నిర్మించి 20 ఏళ్లు దాటిపోవడం, ఎవరూ వసతులపై దృష్టి సారించకపోవడంతో వెలవెలబోయింది. ఆవరణంతా అధ్వానంగా ఉండేది. సిమెంట్ రేకులు పగిలి, పైకప్పు ఛిద్రమైంది. చినుకు పడినా కారిపోవడంతో కాయగూరలు తడిసి, కుళ్లిపోయేవి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయేవారు. ప్రధాన ద్వారం వద్ద కాలువపై ఉన్న పలకలు పగిలి



రైతుబజార్ ముఖద్వారం

పోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురయ్యేవి. విద్యుత్ సౌకర్యం కూడా లేక, ఎలక్ట్రానిక్ కాటాలను వినియోగించుకోలేకపోయేవారు. సెప్టిక్ ట్యాంక్ నిండిపోవడంతో దుర్వాసన వచ్చేది. దీంతో దూరప్రాంతాల నుంచి వచ్చిన మహిళా రైతులు మరుగు సమస్య ఎదుర్కొనేవారు.

నేడు ఇలా..

ఈ నేపథ్యంలో అధికారులు రైతుబజారుకు రూ.7 లక్షలు కేటాయించి, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశారు. పరిసరాలను శుభ్రం చేశారు. పగిలిపోయిన సిమెంట్ రేకుల స్థానంలో ఇనుపరేకులు వేశారు రూఫ్ మొత్తం కొత్తగా రూపుదిద్దారు. ప్రహరీతో పాటు ప్రధాన గేటుకు రంగులద్దారు. దుకాణాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి, దీపాలు అమర్చారు. చార్జింగ్ పాయింట్ కూడా ఏర్పాటు చేశారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించి, మరమ్మతులు చేయించడంతో మరుగు సమస్య తొలగింది. రైతుబజారును చూడచక్కగా ముస్తాబు చేయడంతో పాటు వసతులు కల్పించడంతో వినియోగదారుల తాకిడి పెరిగింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

చేపట్టిన పనులు

- సిమెంట్ రేకులతో ఉన్న పైకప్పును పూర్తిగా తొలగించి, ఇనుపరేకులు వేశారు.
- శిథిలమైన స్టాళ్ల గచ్చులకు మరమ్మతులు చేశారు.
- రైతుబజారుకు, ప్రధాన ద్వారం గేటుకు రంగులు వేశారు.
- బజారు ముందున్న కాల్వపై కల్వర్టు నిర్మించారు.
- సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేయించి, మరమ్మతులు చేయించారు.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న రైతుబజార్

అగనంపూడిలో రైతుబజార్ ఏర్పాటుకు చర్యలు

- స్థల కేటాయింపు, రైతులు, పంటల వివరాల సేకరణ
- కమిషనర్‌కు నివేదిక



రైతు బజార్ కోసం కేటాయించిన స్థలం

అగనంపూడి: అగనంపూడి, ఫార్మాసిటీ నిర్వాసిత కాలనీవాసుల రైతుబజార్ కల త్వరలో నెరవేరనుంది. రైతు బజార్ ఏర్పాటుకు జిల్లా రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించడంతో మార్గం సుగమం అయింది. అగనంపూడిలో రైతు బజార్ ఏర్పాటు చేయాలని ఏడేళ్లుగా స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. అగనంపూడి సమీప గ్రామాల్లో రైతులు కూరగాయలు పండిస్తున్నా అగనంపూడివాసులకు కూరగాయలు రెండు, మూడు చేతులు మారితే గాని అందుబాటులోకి రావడం లేదు. వారపుసంత నాడు వారానికి సరిపడా కూరగాయలు కొనుక్కోవల్సి వస్తోంది. అలాగే అధిక ధరలు చెల్లించి తెచ్చుకోవల్సి రావడంతో ఏళ్ల నుంచి స్థానికులు స్థానికంగా రైతు బజార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి.పూర్ణానందశర్మ, కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి, ప్రసాద్.. ఎమ్మెల్యే నాగిరెడ్డి ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో, కలెక్టర్ స్పందించి జాతీయ రహదారిని ఆనుకొని అగనంపూడి సర్వే నంబర్ 56లో 60 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. జిల్లా రెవెన్యూ అధికారులు సదరు స్థలాన్ని మార్కెటింగ్ శాఖకు అప్పగించారు.

త్వరలోనే టెండర్లు



అగనంపూడిలో రైతు బజార్ కోసం కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకుంటున్నాం. సమీపంలోని రైతులు, పంటల వివరాలను హార్టికల్చర్ విభాగం సేకరించింది. వివరాలతో కూడిన నివేదికను కమిషనర్‌కు పంపించాం. అనుమతి వచ్చిన వెంటనే ప్రతిపాదనలు చేసి టెండర్లు పిలవనున్నాం.

– షేక్ యాసిన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి

కొత్తగా తీర్చిదిద్దాం



నేను ఇటీవలే ఇక్కడ బాధ్యతలు చేపట్టాను. రైతుబజార్ పరిస్థితి చూసి, వెంటనే మార్కెటింగ్ ఏడీ యాసీన్ దృష్టికి తీసుకెళ్లాను. ఆయన నిధులు మంజూరు చేయించారు. దీంతో రైతుబజార్‌ను కొత్తగా రూపుదిద్దాం. ఇటు రైతులు, అటు వినియోగదారులు సంతోషంగా ఉన్నారు.

–సత్యకళ, ఈవో, రైతుబజార్, పెదగంట్యాడ

ఇబ్బందులు తొలగాయి



గతంలో వర్షం పడితే చాలు భయమేసేది. కూరగాయలను దాచుకునే వెసులుబాటు ఉండేది కాదు. దీంతో తీవ్రంగా నష్టపోయేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. కొత్తగా రేకులు వేయడంతో నిశ్చింతగా ఉన్నాం.

–దేముడమ్మ, మహిళా రైతు, గుల్లలపాలెం

కరెంట్ ఇచ్చారు



గతంలో కరెంట్ లేకపోవడంతో ఇబ్బంది పడేవాళ్లం. ఎలక్ట్రానిక్ కాటాలు వినియోగించుకునే అవకాశం ఉండేది కాదు. సాధారణ కాటాల వల్ల ఎక్కువగా మొగ్గ పోయేది. దీంతో మేము నష్టంపోయేవాళ్లం. ఇప్పుడు కరెంట్ ఇచ్చారు. చార్జింగ్ పాయింట్లు కూడా పెట్టారు. కచ్చితంగా కాటా వేస్తున్నాం. వినియోగదారులు సంతృప్తితో ఉంటున్నారు. మాకు కూడా బాగుంది.

– లక్ష్మి, మహిళా రైతు, నర్సీపట్నం

68వ వార్డులో రూ.94 లక్షలతో అభివృద్ధి పనులు

రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

అక్కిరెడ్డిపాలెం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో రూ.34.10 లక్షల వ్యయంతో అక్కిరెడ్డిపాలెం గ్రామం నుంచి పంచవటి వరకు తారు రోడ్డు నిర్మాణం, రూ.60 లక్షల వ్యయంతో గుడివాడ అప్పన్న కల్యాణ మండపం నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు డ్రైనేజీ, గ్రామంలో కుమ్మరి వీధి నుంచి రైల్వే ట్రాక్ వరకు డ్రైనేజీతో పాటు మరో చోట మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని కార్పొరేటర్ గుడివాడ అనూష, వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తి చేశామని చెప్పారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరిస్తున్నామన్నారు. కార్పొరేటర్ గుడివాడ అనూష మాట్లాడుతూ 68వ వార్డులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నాగిరెడ్డి అందిస్తున్న సహకారం ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వరదాడ వెంకటరమణ, సంగ్రాన నూకరాజు, గొంతిన వెంకటలక్ష్మి, రొక్కం వెంకటరావు, శాంతి కుమారి, రెడ్డిపల్లి చిట్టిబాబు, ఈటి సురేష్, అచ్యుతరావు, గుర్రం త్రినాథ్, జీలకర్ర నాగేంద్ర, ఒ.వెంకటరావు, గొంతిన సత్యవతి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

నవయుగ వైతాళికుడు గురజాడ



గురజాడ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అద్దంకి

పెదగంట్యాడ: నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు అని సాహిత్య సుధ వ్యవస్థాపక అధ్యక్షుడు అద్దంకి రాఘవాచార్యులు అన్నారు. గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని పెదగంట్యాడ శాఖా గ్రంథాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం రాఘవాచార్యులు మాట్లాడుతూ గురజాడ రచించిన కన్యాశుల్కం నాటకం అజరామరమన్నారు. అలాగే ఆయన రచించిన దేశభక్తి గీతాలు జాతిని జాగృతం చేశాయన్నారు. కార్యక్రమంలో సురేష్, మహేష్, దేవి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన సేవలే లక్ష్యం

- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- అగనంపూడి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే, హెచ్‌డీసీ చైర్మన్ నాగిరెడ్డి

అగనంపూడి: ఆస్పత్రి అభివృద్ధి, రోగులకు నాణ్యమైన సేవలు అందించడమే అజెండాగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే, అగనంపూడి వంద పడకల ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తిప్పల నాగిరెడ్డి అన్నారు. అగనంపూడి ఏరియా ఆస్పత్రిలో హెచ్‌డీసీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతుల కల్పన, కనీస అవసరాలపై సమావేశం నిర్వహించి, తీర్మానం చేసింది. రెండు కంప్యూటర్లు, ప్రింటర్లు కొనుగోలు చేయడానికి, చిన్న పిల్లల వైద్యానికి అవసరమైన పరికరాలు కొనుగోలు చేయడానికి, పెండింగ్ బిల్లులు చెల్లించడానికి, కంప్యూటర్లు, వివిధ పరికరాలు మరమ్మతులకు చేపట్టడానికి కమిటీ చర్చించి తీర్మానం చేసింది. ముందుగా ఆస్పత్రిలో వార్డులు పరిశీలించారు. నాడు–నేడు కార్యక్రమంలో జరుగుతున్న నిర్మాణాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడువు తేదీలోగా నిర్మాణ పనులు పూర్తి చేసి వంద పడకలు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జె.భారతి, డాక్టర్ ఉష, గాజువాక జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం, కమిటీ ప్రతినిధులు, నాయకులు ఇల్లపు ప్రసాద్, నక్కా కల్యాణి, రమణబాబు, నర్సింగ్ సూపరింటెండెంట్ హేమలక్ష్మి, వైద్యులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణతో కార్మికులకు భద్రత కరవు



దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

కూర్మన్నపాలెం: దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మిక కుటుంబాలకు కేంద్రప్రభుత్వం భరోసా లేకుండా చేస్తోందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1022వ రోజు, గురువారం సంస్థలోని పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం కార్మికులు మొక్కవోని సంకల్పంతో దీక్షలు చేపడుతున్నా కేంద్ర ప్రభుత్వం చూసీచూడనట్లుగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అణచివేత ధోరణి అవలంబించడం అన్యాయమన్నారు. కేంద్రప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా అంతిమ విజయం కార్మికవర్గానిదేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పేదల పక్షపాతి

- విద్యార్థుల ఉజ్వల భవితకు ఎంతో కృషి
- వైద్యం చేరువ చేసిన ఘనత మన ముఖ్యమంత్రిదే..
- ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి
- వాడవాడలా 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..'



వెంకన్నపాలెం సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న దేవన్‌రెడ్డి

అక్కిరెడ్డిపాలెం: మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పేదల పక్షపాతి అన్నారు. 69వ వార్డు తుంగ్లాంలోని సచివాలయం -1 లో గురువారం నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువస్తున్నారని, ఇందుకోసం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారని చెప్పారు. తుంగ్లాం సచివాలయం - 1లో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా లబ్ధిదారులకు రూ. 16,11,19,591లను అందజేశారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి బుక్‌లెట్ ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాలు తెలియజేసే డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. 69వ వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ పి.సింహాచలం, నాయకులు విరోతి రాము, సాలాపు వెంకటరావు, దుబాయి శ్రీను, కాకి అప్పల రెడ్డి, అంగ బాబూరావు, శంకర రెడ్డి, శ్రీనివాస రెడ్డి, కమరున్నీసా బేగం ఈగల పాటి యువశ్రీ తదితరులు పాల్గొన్నారు.



87వ వార్డు తిరుమలనగర్ సచివాలయంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న నాయకులు

87వ వార్డులో..

కూర్మన్నపాలెం: విద్య, వైద్య, వ్యవసాయ రంగాలు బాగుంటేనే మారుమూల పల్లెల్లో సైతం పేద కుటుంబాలకు మంచి జరుగుతుందని నమ్మి, ఈ మూడు రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. 87వ వార్డు తిరుమలనగర్ సచివాలయ పరిధిలో గురువారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సచివాలయ పరిధిలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని సూచించే డిజిటల్ డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. దేవన్‌రెడ్డి మాట్లాడుతూ తిరుమలనగర్ సచివాలయ పరిధిలో డీబీటీ మరియు నాన్ డీబీటీ ద్వారా 18.5 కోట్లు అందజేసినట్లు చెప్పారు. అనంతరం పార్టీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి, బుక్‌లెట్లు అందజేశారు. వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు, గాజువాక మండల క్లస్టర్-4 జేసీఎస్ ఇన్‌చార్జి వాడపల్లి రామచంద్రరాజు, మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్, సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, కోమటి రమాదేవి, జెర్రిపోతుల ఈశ్వరరావు, దుగ్గపు దానప్పలు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నపాలెం సచివాలయంలో..

పెదగంట్యాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో ఆయన్ను గెలిపిస్తాయని వైఎస్సార్ సీపీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. 64వ వార్డు వెంకన్నపాలెం సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు ధర్మాల శ్రీను ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో రూ.13.38 కోట్లతో చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేసేలా డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తిప్పల గోపీ, నక్క రమణ, తిప్పల అప్పలస్వామి, ధర్మాల హరీష్, ధర్మాల లత తదితరులు పాల్గొన్నారు.



తుంగ్లాంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి



77వ వార్డు కేఎన్ పాలెంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి

- 77వ వార్డు కేఎన్‌పాలెం సచివాలయం ఆవరణలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 25 కోట్ల 65లక్షల 60వేల 486 రూపాయలతో చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేసే డిజిటల్ బోర్డును కార్పొరేటర్ బట్టు సూర్యకుమారి ఆవిష్కరించారు. అనంతరం ఆమె ఇంటింటి ప్రచారం చేపట్టారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు.కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరారు.

చురుగ్గా సిద్ధేశ్వరం రహదారి నిర్మాణం



సిద్ధేశ్వరం రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వంశీరెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 74వ వార్డులో సిద్ధేశ్వరం ప్రధాన రహదారి పనులను కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రూ.4 కోట్లు నిధులు మంజూరు చేయడంతో సిద్ధేశ్వరం డబుల్ రోడ్డు నిర్మాణం చకచకా సాగుతోందన్నారు. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సహకారంతో ఎంపీని కలిసి ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరడంతో, ఆయన స్పందించి నిధులు మంజూరు చేశారని వివరించారు. కాలువలు, రోడ్డు నిర్మాణం పూర్తి చేసి, త్వరలోనే వినియోగంలోకి తీసుకువస్తామన్నారు.

దివ్యాంగులకు ఉచిత వైద్య శిబిరం

650 మందికి వైద్య సేవలు




శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగిరెడ్డి తదితరులు

గాజువాక: కేంద్ర ప్రభుత్వ సంస్థ అలిమ్‌కో ఆధ్వర్యంలో దివ్యాంగులకు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గాజువాక జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి శిబిరాలను అందరూ వినియోగించుకోవాలన్నారు. వైద్య సిబ్బంది 650 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో అర్హులకు ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాలు, ఇతర కృత్రిమ అవయవాలు 45 రోజుల్లో ప్రభుత్వం నుంచి అందుతాయని నిర్వాహకులు తెలిపారు.

శిబిరాన్ని సందర్శించిన ఎంపీ జీవీఎల్

శిబిరాన్ని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నర్సింహారావు సందర్శించారు. పలువురు దివ్యాంగులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతామని పేర్కొన్నారు. బీజేపీ గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో జెడ్పీ పి.సింహాచలం, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, పల్లా శ్రీనివాస్, బొడ్డు నర్సింహపాత్రుడు, ఉరుకూటి చందు, డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చినతల్లి, కార్యక్రమ కో–ఆర్డినేటర్ రవి కుమార్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ కమలాకర్, మెడికల్ విభాగం ఏడీ మాధవి, హైస్కూల్ హెచ్‌ఎం కె.విజయ ప్రశాంతి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విశ్వేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన



లక్ష బిల్వపత్రి పూజలు అందుకున్న విశ్వేశ్వరుడు

పెదగంట్యాడ: జీవీఎంసీ 73వ వార్డు వుడా కాలనీ వినాయకనగర్‌లోని కాశీవిశ్వేశ్వర విశాలాక్షి సమేత పంచాయతన ఆలయంలో విశ్వేశ్వరస్వామికి గురువారం లక్ష బిల్వ పత్రి పూజ చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య ఆధ్వర్యంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఏకధాటిగా ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఆవరణలో పెద్ద ఎత్తున హోమం చేశారు. మంత్రి అమర్‌నాథ్ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో పెద్ద సంఖ్యలో అన్నప్రసాదం స్వీకరించారు.

హెచ్‌ఆర్ ఇన్‌చార్జికి సత్కారం

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని ప్లాంట్ హెచ్‌ఆర్ ఇన్‌చార్జి చక్రవర్తి అన్నారు. ప్లాంట్ హెచ్‌ఆర్ నూతన ఇన్‌చార్జిగా నియమితులైన సందర్భంగా ఆయనను ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, పి.వి.రమణమూర్తి, కారు రమణ తదితరులు పాల్గొన్నారు.